అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 9, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :53 | పేజీలు :05

# అన్నపై తమ్ముడి దాడి

అక్కడికక్కడే మృతిచెందిన విజయ్‌బాబు



4లో..

# 26న మెగా జాబ్ మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



4లో..



- సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్
- ఎల్కతుర్తిలో ఏర్పాట్లు పరిశీలన

3లో..

# ఎగసిన కెరటం బీఆర్ఎస్

- పాతికేళ్ళ ప్రస్థానంలో అనేక మైళ్లురాళ్లు
- బహిరంగ సభను విజయవంతం చేయాలి



- టికెట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపికలోనూ జిల్లా అధ్యక్షులే కీలకం..
- హైకమాండ్ సంచలన నిర్ణయం
- సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం
- అహ్మదాబాద్‌లో ముగిసిన ఏఐసీసీ సమావేశాలు
- దేశవ్యాప్తంగా 1200 మందికిపైగా సభ్యులు..
- సోనియా, రాహుల్, ఖర్గే, రేవంత్ హాజరు

# డీసీసీలకు ఫుల్ పవర్స్

కాంగ్రెస్‌లో నయా జోష్

2లో..

ప్రధానం చేసిన కేఎన్ఆర్ఎంసీ వీసీ నందకుమార్ రెడ్డి

డాక్టర్ భార్గవికి శుభాకాంక్షల వెలువ

5లో..

# డాక్టర్ భార్గవికి డిగ్రీ పట్టా



# కరానీలో లోపాల మంట

## ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్

## ప్రజల ఆరోగ్యంతో యాజమాన్యం చెలగాటం

5లో..

- నెలకు రూ. 80 కోట్లకుపైనే టర్నోవర్ !
- అయినా కనీస ప్రమాణాలు కరువు
- ఎమ్మెల్యే అదేశాలతో అధికారుల తనిఖీలు
- విస్తుపోయే అంశాలు వెలుగులోకి..
- సీరియస్‌గా స్పందించిన కలెక్టర్..
- వెంటనే పరిశీలించాలంటూ సంబంధిత శాఖలకు ఆదేశాలు..




ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది వరంగల్‌లోని కరానీ స్పైసెస్ కంపెనీ. నగరం నడి బొడ్డున నెలకు రూ. 80 కోట్ల టర్నోవర్ గల కంపెనీ కనీస ప్రమాణాలు పాటించడంలేదు. అంతపెద్ద పేరు మోసిన కంపెనీకి కనీసం ట్రేడ్ లైసెన్స్ లేదు. ఇక ఫైర్ సేఫ్టీతో పాటు పొల్యూషన్ సర్టిఫికెట్ జాడ అసలే లేదు. ఇండస్ట్రీ నుంచి ప్రతి రోజూ పెద్ద ఎత్తున వచ్చే కారం ఘాటుతోపాటు దుమ్ముధూళితో స్థానికులు అవస్థలు పడుతున్నా, అనారోగ్యం పాలవుతున్నా పట్టింపు లేదు. ఈక్రమంలోనే జనావాసాల నుంచి దూరంగా కంపెనీని తరలించాలని గతంలో అనేకసార్లు స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఆవైపు కన్నెత్తి చూసిన పాపానపోలేదు. తాజాగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం తనిఖీలు నిర్వహించగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు రిపోర్టు అందించినట్లు సమాచారం. వెంటనే స్పందించిన కలెక్టర్ సత్యశారద కరానీ కంపెనీని పరిశీలించాలని పొల్యూషన్, ఫైర్, లేబర్ తదితర శాఖలను ఆదేశించినట్లు తెలిసింది. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

# తెలంగాణలో బీజేపీని అధికారంలోకి రానివ్వం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో హాట్‌కామెంట్స్



5లో..

## తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాలి

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

హన్మకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య

5లో..

# డీసీసీలకు ఫుల్ పవర్స్

- కాంగ్రెస్‌లో నయా జోష్
- టికెట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపికలోనూ జిల్లా అధ్యక్షులే కీలకం..
- హైకమాండ్ సంచలన నిర్ణయం
- సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం
- అహ్మదాబాద్‌లో ముగిసిన ఏఐసీసీ సమావేశాలు
- 1200 మందికిపైగా సభ్యులు..
- సోనియా, రాహుల్, ఖర్గే, రేవంత్ హాజరు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : వరుస ఓటములతో కుదేలవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన దిశగా మరో అడుగు ముందుకేసింది. ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ఎక్కువ అధికారాలు, ప్రాధాన్యత, స్వయం ప్రతిపత్తి అంశాలపై ఇటీవల సుదీర్ఘంగా చర్చించింది. ఈక్రమంలోనే ఇవాళ.. అహ్మదాబాద్ వేదికగా రెండు రోజులుగా జరుగుతున్న ఏఐసీసీ విస్తృస్థాయి సమావేశంలో సంచలన నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు ఫుల్ పవర్స్ కట్టబెట్టాలని హైకమాండ్ నిర్ణయించింది. పార్టీ తరుపున పోటీలో నిలిచే అభ్యర్థుల ఎంపికలోనూ డీసీసీ అధ్యక్షులదే నిర్ణయంకానుంది. జిల్లా అధ్యక్షులకు పవర్స్ ఏఐసీసీ నిర్ణయంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. కాగా ఈ సమావేశంలో అగ్రనేతల సోనియాగాంధీ, రాహుల్ గాంధీతోపాటు దేశవ్యాప్తంగా 1200 మందికిపైగా ఏఐసీసీ సభ్యులు పాల్గొన్నారు.

### 750 డీసీసీ అధ్యక్షులతో నేరుగా చర్చలు ..

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పూర్తి అధికారం కట్టబెట్టాలని కాంగ్రెస్ కొంతకాలంగా భావించింది. దీనిని అమలు చేయడానికి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీలు.. మార్చి 27, 28, ఏప్రిల్ 3వ తేదీల్లో ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో మూడు బ్యాచ్లలో దాదాపు 750 డీసీసీ అధ్యక్షులతో నేరుగా చర్చలు జరిపారు. అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జిలు పాల్గొన్న సమావేశంలో డీసీసీ అధ్యక్షుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈమేరకు అహ్మదాబాద్‌లో నిన్న, ఇవాళ జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం, ఏఐసీసీ సమావేశాల్లో అగ్రనేతలు చర్చించి తుది నిర్ణయం తీసుకున్నారు. 2025, 26లో కీలకమైన రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ నిర్మాణాత్మక సంస్కరణలు సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేస్తాయని అధినాయకత్వం భావిస్తుంది. అధిష్టానం నిర్ణయంతో టికెట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపికతోసహా పార్టీ వ్యవహారాల్లోనూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇక మరింత నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు.

### తెలంగాణ నుంచి 40 మంది..

గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు ముగిశాయి. మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి వందేళ్లు, సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ , ప్రియాంకాగాంధీతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులు, ఎంపీలు, పీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. దాదాపు 64ఏళ్ల తర్వాత తొలిసారి అహ్మదాబాద్‌లో ఏఐసీసీ ప్లీనరీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఈ సమావేశాలకు తెలంగాణ నుంచి 40 మంది నేతలకు ఆహ్వానం అందింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, వంశీ చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



అక్షర దర్బార్, చిట్యాల : ఈనెల 26న భూపాలపల్లి పట్టణంలో నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ దొబ్బెట అనిల్ కోరారు. బుధవారం ఆయన చిట్యాల మండల కేంద్రంలో మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అనిల్ కోరాడు.



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

## రైతులు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

**మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్**

**రాజులకొత్తపల్లిలో దెబ్బతిన్న పంటల పరిశీలన**

అక్షర దర్బార్,తొర్రూరు: వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ భరోసా నిచ్చారు బుధవారం నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామంలో నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే మురళి నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అకాల వర్షంతో వరి, మామిడి తోట, మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం జరిగిందని, తక్షణమే నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన వరి పంటలు చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో అపారనష్టం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి మరియు వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతి..

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురానికి చెందిన కుసుంబ మోతే రావు రోజు వారి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. మంగళ వారం వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. మోతే రావుకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.



## 'గావ్ చలో.. బస్తీ చలో'పై రివ్యూ మీటింగ్

అక్షర దర్బార్, మల్హర్ : మలహర్ రావు మండల బీజేపీ క్రియాశీల సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ అధ్యక్షతన మండలంలోని కొయ్యూరు కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ప్రతి గ్రామంలో సమావేశం నిర్వహించాలని, రేపు ఎల్లుండి ప్రతి కార్యకర్త ఇంటి మీద పార్టీ జెండా ఆవిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సభావత్ నాగరాజు లింగన్నపేట అశోక్. గంగాధర్ సమ్మయ్య తోటపల్లి మహేందర్ రెడ్డి రాళ్ల బండి ప్రశాంత్ వెన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అంగజాల రాకేష్ ఎస్కే నిశాన్ వేమునూరి సతీష్ రెడ్డి జంగ లక్ష్మీనారాయణ కంబాల శ్రీకాంత్ గాదనవేణి రాజయ్య అక్కల రమేష్ ఉరుకొండ పవన్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన

**హాజరైన ఎమ్మెల్యే దొంతి**



అక్షర దర్బార్, నర్సంపేట : నియోజకవర్గంలోని గురిజాల,కొండాపూర్, నర్సంపేట పట్టణం ద్వారకపేటలలో మూడు నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో 7.5 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.

## జై బాపు జై భీం జై సంవిధాన్ నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

అక్షర దర్బార్, శాయంపేట : జై బాపు, జై భీం, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి నాయకులకు సూచించారు. బుధవారం నేరేడుపల్లి అప్పయ్య పల్లి ప్రగతి సింగారం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని మార్చాలని అనడం బీజేపీ పతనానికి నాంది అని అభివర్ణించారు. రాజ్యాంగంతోనే బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రణయ్ దీప్, నాయకులు చల్లా చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారెపల్లి రవీందర్,రఘుపతి రెడ్డి, ఆది రెడ్డి, కృష్ణమూర్తి, చిందం రవి , నిమ్మల రమేష్, హైదర్ సమ్మిరెడ్డి ,భాస్కర్, రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి



అక్షర దర్బార్ చిట్యాల : ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. చిట్యాల మండలం నావాబుపేట గ్రామానికి చెందిన జిల్లెల్ల కుమార్ కైలాపూర్ గ్రామంలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో విధులు ముగుంచుకుని రాత్రి బైక్ పై నవాబుపేటకు తిరిగి వెళ్తుండగా మార్గ మధ్యలో సివిల్ సప్లై గోదాం మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి ఎదురుగా ఉన్న చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య జిల్లెల్ల కృప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.



# బీమా డబ్బులు అందజేత

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మండలం లోని చంద్రయ్యపల్లి గ్రామంలో చంద్ర పురుషుల సంఘం సభ్యుడు అజ్మీర సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన దుగ్గొండి పురుషుల సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ చేతుల మీదుగా బుధవారం బీమా డబ్బులను అందజేశారు. సాముహిక నిధి పథకం నుండి రూ.70 వేలు, అభయనిధి పథకం నుండి  రూ.10 వేలు మొత్తం రూ.80 వేలు మృతుడి భార్య శ్యామలకు అందజేసినట్లు అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బానోతు రమేష్, పాలకవర్గ సభ్యులు వడ్డేపల్లి మృత్యుంజయుడు,  భాషబోయిన రాజు,సలపాల ప్రభాకర్, ఉప్పుల రాజు,మామిడి ఐలయ్య, భాషబోయిన చరణ్ రాజ్,పాక రాజయ్య,బానోతు సాంబయ్య,సయ్యద్ బషీర్, సంఘ ఘణకులు ఏడెల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



- పాతికేళ్ళ ప్రస్థానంలో అనేక మైళ్లురాళ్లు
- బహిరంగ సభను విజయంతం చేయాలి
- సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్
- ఎల్కతుర్తిలో ఏర్పాట్లు పరిశీలన

# ఎగసిన కెరటం బీఆర్ఎస్

అక్షరదర్బార్, ఎల్కతుర్తి : పాతికేళ్ళ గులాబీ జెండా ప్రస్థానంలో అనేక పోరాటాలు, మరెన్నో మైళ్లురాళ్లు అధిగమించామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. పదవులను తృణ పాయంగా త్యజించాం.. ప్రజల దీవనలతో మళ్ళీ ప్రజాక్షేత్రంలో కెరటంలా ఉవ్వెత్తున నిలిచాం అని తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీ.ఆర్.ఎస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వినోద్ కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పాతికేళ్ళ ప్రస్థానంలో పోరాటాలు, తెలంగాణ రాష్ట్ర సాధన, అనంతరం అధికారంలోకొచ్చి తొమ్మిదేళ్ళలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, సంక్షేమంలో రికార్డులు సృష్టించాం అని వినోద్ కుమార్ వివరించారు. 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ప్రతిపక్ష నేత, పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీని అవహేళన చేశారని, ఎవరూ గులాబీ పార్టీలో చేరవద్దు అని చెప్పారని గుర్తు చేశారు. పార్టీ పుట్టుక మున్నాళ్ళ ముచ్చట అని, మూడు రోజుల్లో పార్టీ క్లోజ్ అవుతుందని అప్పట్లో వారిద్దరూ విషం కక్కారు అన్నారు. అయినా అలుపెరుగని పోరాటాలు చేసి పడి లేచిన కెరటంలా ఉవ్వెత్తున గులాబీ పార్టీ లేచి నిలబడిందని వివరించారు. గులాబీ జెండా పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయంతం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. అనంతరం బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన జాతీయ, రాష్ట్ర రహదారుల పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎల్కతుర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మహేందర్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**బీజేపీ వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ ప్రసాద్ రావు**



అక్షర దర్బార్, చిట్యాల : స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ వరంగల్ పార్లమెంటు కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ పిలుపునిచ్చారు. చిట్యాల మండల కేంద్రంలో బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యములో పార్టీ  ముఖ్య కార్యకర్తల సమావేశం  జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న లింగంపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమములో బిజెపి చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు,బిజెపి మండల సీనియర్ నాయకుడు గుండ సురేష్,చెన్నమనేని సంపత్,గజనల రవీందర్,అనుప మహేష్, శ్రీహరి,సదానందం, శ్రీకాంత్ కత్తుల ఐలయ్య, వెంకటేష్, బుర్రి తిరుపతి, చింతల రాజేందర్ మోత్కూరి సదయ్య, చందు వీరస్వామి, సారంగ పాణి గోపగాని రాజు తదితరులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

అక్షర దర్బార్, ఆత్మకూర్: చిరుధాన్యాలతో సంపూర్ణమైన ఆరోగ్యం ఉంటుందని ఐసీడీఎస్ ఆత్మకూరు సెక్టార్ సూపర్ వైజర్ ఉమాదేవి అన్నారు. బుధవారం ఆత్మకూరు అంగన్ వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు, మహిళలకు, చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు దేవమ్మ, కరుణ, పుష్పనీలా సులోచన, పద్మ, వాణి, శ్రీవిద్య  పాల్గొన్నారు..

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**నడికూడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రమౌళి**

అక్షర దర్బార్, పరకాల : ఈ నెల 27న ఎల్కతుర్తి లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం హుజరాబాద్ రోడ్ నడికూడ మారుతి గార్డెన్స్ లో నడికూడ మండల అధ్యక్షులు దురిశేట్టి చంద్రమౌళి (చందు) ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, నడికూడ మండల అబ్జర్వర్ కోరే రమేష్, సమన్వయ కమిటి సభ్యులు మేడిపల్లి శోభన్, భీముడి నాగిరెడ్డి, మచ్చ రవీందర్, చందా కుమారస్వామి, మండల యూత్ నాయకులు పోచంపల్లి రఘు, సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ, దురిషెట్టి వెంకటేష్(రేవంత్), దండు సుధాకర్  తదితరులు పాల్గొన్నారు.





# ట్రేడ్స్ మెన్ ల సమస్యలు పరిష్కరించాలి

**ఓసీపీ-3లో యూనియన్ల ఆందోళన**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియా కేటీకే ఓపెన్ కాస్ట్ లో ట్రేడ్స్ మెన్ లను నియమించాలని, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఓసీ-3కి ఎవరిని డిప్యూటేషన్ పై బదిలీ చేయరాదని, హెల్పర్ లను ఇవ్వాలని కోరుతూ ట్రేడ్స్ మెన్ లతో పాటు, కార్మిక సంఘాలన్ని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్  చేశాయి. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను బుధవారం ఓసీ 2 మేనేజర్ కృష్ణ ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాలం చెల్లిన యంత్రాలను తొలగించాలని, రిటైర్మెంట్ అయిన టెక్నీషియన్ల స్థానంలో కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలనీ కోరారు. కార్యక్రమం లో ట్రేడ్స్ మెన్ ల తో పాటు ఐ ఎన్ టి యు సి నాయకులు పసునూటి రాజేందర్ మధుకర్ రెడ్డి,  ఏబూసి ఆగయ్య, ఆర్. సమ్మిరెడ్డి, పి. కృష్ణ, కే. రాజయ్య, మండల శ్రీనివాస్, మండ సంపత్, ఏ ఐ టి యు సి నాయకులు, చేరాలు, నారాయణ,సింగ్, కృష్ణ ఎన్. రవీందర్, పర్వతాలు, ఈ. మల్లేష్, బి ఎం ఎస్ నాయకులు సుజెందర్, రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# 26న మెగా జాబ్ మేళా

- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈనెల 26న భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 700 కంపెనీలు పాల్గొంటున్న జాబ్ మేళాలో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతారని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# సర్కార్ బడులను బలోపేతం చేయాలి

అక్షర దర్బార్, చిట్యాల : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తల్లిదండ్రుల దృక్పథంలో మార్పు రావడానికి బడిబాట ఎంతో సహకరిస్తుందని చిట్యాల మండలంలోని చింతకుంట రామయ్యపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరపు భద్రయ్య తెలిపారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం లో భద్రయ్య మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పాఠశాలలోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ ఉచిత భోజన వసతి ఉచిత దుస్తుల పంపిణీ కలదని వాటిని తల్లిదండ్రులు వారి పిల్లల కొరకు ఉపయోగించుకోవాలని వారి బంగారు భవిష్యత్ కి ఉపాధ్యాయులతో కలిసి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిప్రసాద్ జ్యోతిబాయ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

**విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం**

**తొర్రూరులో ఘటన**

అక్షర దర్బార్,తొర్రూరు : ప్రైవేట్ స్కూల్ బస్సును లారీ ఢీకొన్న ఘటన బుధవారం పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తొర్రూరు పట్టణ కేంద్రంలోని పీఎస్ఆర్ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సులో విద్యార్థులను పాఠశాలకు తీసుకొస్తున్న క్రమంలో ఆర్టీసీ డిపో సమీపంలో స్కూల్ బస్సును వెనుక నుండి లారీ ఢీకొట్టింది. ఈ సమయంలో బస్సులో ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు పెను ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను బుధవారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి పరామర్శించారు. నైన్ పాక గ్రామంలో నల్లబెల్లి మల్లమ్మ చనిపోగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జూకల్ గ్రామంలో అన్నం కొమురయ్య, తాడిశెట్టి లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నవాబుపేట గ్రామ కరోబార్ జిల్లాల కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, నివాళులర్పించారు. కార్యక్రమంలో నైన్ పాక గ్రామ శాఖ అధ్యక్షుడు తొట్ల రాజయ్య , కంకనాల శంకర్ , పాలడుగుల రఘుపతి , బిక్కనూరి విజయ్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర నరేందర్ ,




మండల ఉపాధ్యక్షుడు దొంతి రాంరెడ్డి , రేగురి స్వామి రెడ్డి , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ , నాగరాజు , అందుగుల రాజు , మధుకర్ , రాము , మధు , సదనందం , చింతల సుమన్ , మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

**మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్**

అక్షరదర్బార్, భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం వెంకట సాయి గార్డెన్లో జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నో అవమానాలు, అవహేళనలు అన్నిటినీ అధిగమించి స్వరాష్ట్రాన్ని సాధించి 4 కోట్ల తెలంగాణ ప్రజల కళను సాకారం చేసి సగర్వంగా నిలిపిన జెండా "గులాబీ జెండా" అని అన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తి లో జరిగే మన ఇంటి పార్టీ పండుగ రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా తరలి విజయవంతం చేద్దాం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, మాజీ



ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, మాజీ జెడ్పీటిసి వంగ రవీందర్, మాజీ ఎంపీపీ సంగ సంపత్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫొద్దీన్, సల్పాల తిరుపతి, శనిగరపు సదానందం, అప్పని బిక్షపతి, మర్రి మల్లేష్,గుడి కందుల పూర్ణ చందర్, రాజు, కండే సుధాకర్, ఎర్రోజు వినయ్, తాళ్లపల్లి కుమార్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం

అక్షరదర్బార్, భీమదేవరపల్లి: రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు భీమదేవరపల్లి మండలంలోని రాంనగర్, బొల్లోనిపల్లి, మంగలపల్లి, గట్లనర్సింగపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తూ, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గూల్ల పూర్ణచందర్, భాషా, సుమన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్, గజ్జల రమేష్, పోగుల శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# అన్నపై తమ్ముడి దాడి

**- అక్కడికక్కడే మృతి చెందిన విజయ్ బాబు**

అక్షరదర్బార్, వాజేడు: మద్యం మత్తులో ఘర్షణ పడి అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటనలో అన్న అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త టేకులగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వాసం బుల్లబ్బాయి, వాసం విజయబాబు అన్నదమ్ములు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మద్యం సేవించి వచ్చిన బుల్లబ్బాయి కుటుంబ సభ్యులతో వాగ్వాదానికి దిగాడు. దీంతో వారించిన సోదరుడు వాసం విజయబాబు (30)పై పదునైన ఆయుధంతో దాడి చేయగా తీవ్రంగా గాయపడిన విజయబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి చిన్న తమ్ముడు వాసం రాజేంద్ర ప్రసాద్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపురం సీఐ బండారి కుమార్ తెలిపారు.



# కరానీలో లోపాల మంట

- ప్రభుత్వ నిబంధనలు భేఖాతర్
- ప్రజల ఆరోగ్యంతో యాజమాన్యం చెలగాటం
- నెలకు రూ. 80 కోట్లకుపైనే టర్నోవర్ !
- అయినా కనీస ప్రమాణాలు కరువు
- ఎమ్మెల్యే అదేశాలతో అధికారుల తనిఖీలు
- విస్తూపోయే అంశాలు వెలుగులోకి..
- సీరియస్‌గా స్పందించిన కలెక్టర్..
- వెంటనే పరిశీలించాలంటూ సంబంధిత శాఖలకు ఆదేశాలు..




అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తోంది వరంగల్‌లోని కరానీ స్పైసెస్ కంపెనీ. నగరం నడిబొడ్డున నెలకు రూ. 80 కోట్ల టర్నోవర్ గల కంపెనీ కనీస ప్రమాణాలు పాటించడంలేదు. అంతపెద్ద పేరు మోసిన కంపెనీకి కనీసం ట్రేడ్ లైసెన్స్ లేదు. ఇక ఫైర్ సేఫ్టీతోపాటు పొల్యూషన్ సర్టిఫికెట్ జాడ అసలే లేదు. ఇండస్ట్రీ నుంచి ప్రతి రోజూ పెద్ద ఎత్తున వచ్చే కారం ఘాటుతోపాటు దుమ్ముధూళితో స్థానికులు అవస్థలు పడుతున్నా, అనారోగ్యం పాలవుతున్నా పట్టింపులేదు. ఈక్రమంలోనే జనావాసాల నుంచి దూరంగా కంపెనీని తరలించాలని గతంలో అనేకసార్లు స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఆవైపు కన్నెత్తి చూసిన పాపానపోలేదు. తాజాగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం తనిఖీలు నిర్వహించగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు రిపోర్టు అందించినట్లు సమాచారం. వెంటనే స్పందించిన కలెక్టర్ సత్యశారద కరానీ కంపెనీని పరిశీలించాలని పొల్యూషన్, ఫైర్, లేబర్ తదితర శాఖలను ఆదేశించినట్లు తెలిసింది.

## నగరం నడిబొడ్డున..

నగరం నడిబొడ్డున వరంగల్– నర్సంపేట ప్రధాన రహదారిని ఆనుకొని జాన్‌పాక వద్ద కరానీ స్పైసెస్ కంపెనీని 30 ఏండ్ల కింద ఏర్పాటు చేశారు. ఇక్కడే తయారయ్యే కారం, పసుపు, పచ్చళ్ల పొడితోపాటు పలు ప్రాడెక్టులు పక్క రాష్ట్రాలతోపాటు విదేశాలకు సైతం ఎగుమతి అవుతుంటాయి. అయితే.. రానురాను నగర విస్తరణతో చుట్టపక్కల ఇండ్లు పెరిగిపోయాయి. కంపెనీ సమీపంలోనే ఉర్దూ పాఠశాలతోపాటు ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతున్నాయి. కాగా, కంపెనీ పని వేళల్లో ఇండస్ట్రీ నుంచి పెద్దఎత్తున వచ్చే కారం ఘాటుతోపాటు దుమ్ముధూళితో స్థానికులు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక పలువురు చర్మ, కంటి, శ్వాస సంబంధిత వ్యాధుల భారినపడున్నారు. ఈక్రమంలోనే కరానీ కర్మాగారాన్ని అక్కడి నుంచి తరలించాలని స్థానికులు కొన్నేళ్ల నుంచి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. జనావాసాల మధ్య నుంచి బయటకు పంపాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు, గ్రీవెన్స్‌లోనూ పలు మార్లు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు.

### ఎమ్మెల్యే ఆదేశాలతో..

ఈక్రమంలోనే కొద్ది రోజుల కింద జాన్‌పాకలో నిర్వ హించిన సన్నబియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో అధికారులు, స్థానికులు దగ్గు, తుమ్ములతో అవస్థలు పడ్డారు. గమనించి ఇదేంటని ప్రశ్నించిన ఎమ్మెల్యేకు స్థానికులు అసలు విషయం చెప్పారు. కరానీ కంపెనీ వల్ల నరకం అనుభవిస్తున్నామని, తాము చాలా ఏండ్లుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. కరానీ కంపెనీని సందర్శించాలని, నిబంధన ల ప్రకారం నడుస్తుందా తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో సోమవారం మున్సిపల్ అధికారులతోపాటు గీసుగొండ తహసీల్దార్ రియాజుద్దీన్ కంపెనీ ని సందర్శించి యాజమాన్యంతో మాట్లాడారు. కాగా అధికారుల తనిఖీల్లో విస్తుపోయే అనేక విషయాలు వెలుగుచూశాయి.

## నిబంధనలను తుంగలో..

నిబంధనలన్నీ తుంగలో తొక్కిన యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్నట్లు తేలింది. అంతపెద్ద పేరు మోసిన కంపెనీకి కనీసం ట్రేడ్ లైసెన్స్ లేకపోవడం గమనార్హం. 2023లోనే కాలపరిమితి ముగిసినప్పటికీ మళ్లీ రెన్యువల్ చేసుకోలేదు. ఫైర్ సేఫ్టీ జాడ అసలేలేదు. వరంగల్ మండలం 3వ డివిజన్ కొత్తపేట వద్ద నిర్మాణంలో ఉన్న మరో కంపెనీ పేరునే ఉన్న పొల్యూషన్ సర్టిఫికెట్ సైతం ఇక్కడ వినియోగిస్తున్నారు. అంతేగాక లేబర్ రూల్స్‌కు విరుద్ధంగా సిబ్బందితో పని చేయించుకుంటున్నట్లుగా అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు సంబంధించిన రిపోర్టును అధికారులు వరంగల్ కలెక్టర్ సత్యశారద, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ అశ్విని వాకడేకు నిన్న పంపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ .. కరానీ కంపెనీని పరిశీలించాలని పొల్యూషన్, ఫైర్, లేబర్ తదితర శాఖలను ఆదేశించినట్లు సమాచారం.

# డాక్టర్ భార్గవికి డిగ్రీ పట్టా

- ప్రధానం చేసిన కేఎన్ఆర్ఎంసీ వీసీ నందకుమార్ రెడ్డి
- శుభాకాంక్షలు తెలిపిన పలువురు





అక్షరదర్బార్, హనుమకొండ: ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ పిన్నింటి భార్గవి డిగ్రీ పట్టా అందుకున్నారు. హనుమకొండలోని కాకతీయ మెడికల్ కాలేజీలో మంగళవారం రాత్రి 61వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రామ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య ముఖ్య అతిథులుగా హాజరై 2019 సంవత్సరంలో ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 230 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ మురళి అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో భాగంగా పిన్నింటి వెంకటేశ్వరరావు, పద్మశ్రీ దంపతుల కూతురు డాక్టర్ పిన్నింటి భార్గవి కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నందకుమార్ రెడ్డి నుంచి డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ వేడుక విద్యార్థుల కృషి నిబద్ధతకు గుర్తింపుగా నిలిచింది. ఈ వేడుకలో డాక్టర్ పట్టా అందుకున్న పిన్నింటి భార్గవికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. పిన్నింటి వెంకటేశ్వరరావు, పద్మశ్రీ కూతురు డాక్టర్ పిన్నింటి భార్గవి విద్యలో అంచెలంచెలుగా ఎదిగారు. పట్టుదల, కృషితో లక్ష్యాన్ని ముద్దాడారు. డిగ్రీ పట్టా అందుకున్న డాక్టర్ భార్గవికి భార్గవికి ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మిట్టపల్లి సంపత్ రావుతో పాటు పలువురు అధికారులు, బంధుమిత్రులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. అనేకమంది డాక్టర్ భార్గవిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

# తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాలి

- వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి
- హన్మకొండ డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య

అక్షరదర్బార్, హనుమకొండ : వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందించాలని షెడ్ నెట్ ద్వారా నీడ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయనున్నామమని అన్నారు. ఉదయం 6 గంటలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లి 11:30 లోపు ఇంటికి చేరుకుంటే బాగుంటుందని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలపై తెల్లటి రుమాలు, లేకపోతే క్యాప్ లాంటివి ధరించాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. తాగునీరు అధికంగా తీసుకోవాలని కోరారు. వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణించినట్లయితే తహసీల్దార్, ఎస్సై, డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ విచారించి నివేదిక ఇస్తారని అన్నారు. వడదెబ్బకు గురైన వారికి తలనొప్పి, తీవ్రమైన జ్వరం, నాలుక ఎండిపోవటం, దాహం వేయడం, వాంతులు, పూర్తి ఆపస్మారక స్థితిలోకి వెళ్లడం లక్షణాలు ఉన్నవారిని వెంటనే చల్లని ప్రాంతానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన క్లాత్‌లతో తూడవాలని సూచించారు. వేసవి దృష్ట్యా జిల్లాలో 3 లక్షలకుపైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తామని, వడదెబ్బ బారీన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణలో బీజేపీని అధికారంలోకి రానివ్వం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో హాట్ కామెంట్స్

అక్షరదర్బార్, హైదరాబాద్: పేదలు, బలహీన వర్గాల అభివృద్ధికి రాహుల్ గాంధీ చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ సూచించిన విధంగా తాము తెలంగాణలో కుల గణన చేసి చూపించామని, దీనిపై ఆయన లోక్‌సభలో మాట్లాడాతారనే భయంతో ఆయనకు మోదీ మైక్ ఇవ్వ లేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసగిస్తూ బీజేపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో తాము బీజేపీకి అవకాశం ఇవ్వమని, వల్లభాయ్ పటేల్ పుట్టిన గుజరాత్ గడ్డపై నుంచి తాను చెబుతున్నానని తెలిపారు. తాము నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో తమకు స్వాతంత్ర్యం వచ్చిందని, అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉందని వెల్లడించారు. తమకు వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం ఇచ్చారని, సోనియా గాంధీ తమకు తెలంగాణ అందించించారని అన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో తాము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వమని, బీజేపీని అడ్డుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేందుకు తాను ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాలను తీసుకొని వెళుతున్నామని, రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915